క్లుప్తంగా

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం



అధ్యక్షుడిని సన్మానిస్తున్న మౌనిష్ రెడ్డి

ఆదిలాబాద్‌టౌన్: ఇటీవల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన నగేశ్‌ను సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి సన్మానించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఇటీవల క్రాంతినగర్‌కు చెందిన తరుణ్ ప్రమాదవశాత్తు గాయపడగా ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. నెలరోజులకు సరిపడే సరుకులు అందజేశారు. ఆయన వెంట ఆశన్న యాదవ్, సురేందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

రాజేశ్వరరావు త్యాగం మరువలేనిది



నివాళులర్పిస్తున్న నాయకులు

ఆదిలాబాద్: స్వాతంత్ర్య సమరయోధులు, సీపీఐ అగ్ర నాయకులు చండ్ర రాజేశ్వరరావు త్యాగం మరువలేనిదని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో చండ్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలోనూ ఆయన కీలకపాత్ర పోషించారన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎంతగానో ఉద్యమించారన్నారు. నాయకులు కుంటాల రాములు, అమీనా బేగం, అర్ధంగి రమేశ్, ఖండాల గణేష్, పుష్ప, నాగలక్ష్మి, వెంకటమ్మ, బొల్లి కావ్య, కార్తీక్, గంగన్న పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగించవద్దు



బ్యాగులు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో

నార్నూర్: ప్లాస్టిక్‌ను వినియోగించవద్దని ఎంపీడీవో జవహర్‌లాల్, ఎంపీవో సాయిప్రసాద్‌లు అన్నారు. బుధవారం ప్లాస్టిక్ వాడకంపై అంగడీ బజార్‌లో వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వద్దేవద్దని వాడితే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వలన మానవులకి అనేక నష్టాలు కలుగుతాయన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు కాలుష్యం, జీవవైవిధ్యం క్షీణించడం, నీరు, ఆహారం కలుషితం కావడం వాతావరణ మార్పులు, ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయన్నారు. ఎవరైనా వ్యాపారస్తులు ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అనంతరం వ్యాపారస్తులకు ఉచితంగా కాటన్ కవర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోతిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబానికి చేయూత



ఆర్థిక సాయం చేస్తున్న ఉపాధ్యాయులు

బోథ్: తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి ఇల్లు మంటల్లో కాలిపోయిందని తెలుసుకుని, ఆ కుటుంబానికి చేయూతనందించి తమ ఉదారత చాటుకున్నారు బోథ్ మండలంలోని కౌఠ(బి) గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు. మండలంలోని రాంనగర్ గ్రామానికి చెందిన అజాడె గాయత్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. ఈనెల 7న రాంనగర్‌లోని విద్యార్థి చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు మంటల్లో కాలిపోయింది. వస్తు సామాగ్రి కాలిబూడిదయ్యింది. విషయం తెలుసుకున్న పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం విద్యార్థి ఇంటికి వెళ్లి రూ.11 వేలను కుటుంబసభ్యులకు అందజేశారు.

ఇష్టపడి చదవాలి

బేల: ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు ఇష్టపడి చదవాలని, భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ ఆర్‌సీవో అగస్టీన్ అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని సదల్‌పూర్ గ్రామంలోని ఎస్టీ బాలికలు మినీ గురుకులం ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో లైజన్ ప్రిన్సిపాల్ కాంబ్లే అనిల్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మాల, వార్డెన్ సారిక, సీఆర్టీలు పునాబాయి, సురేఖ, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం



శివపార్వతుల కల్యాణ ఘట్టం



హాజరైన భక్తజనం

గుడిహత్నూర్ మండల కేంద్రంలోని అతి ప్రాచీన శివాలయంలో శివ పార్వతుల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఏడు రోజులుగా నిర్వహిస్తున్న సప్తాహ ముగింపు వేడుకల్లో భాగంగా బుధవారం ఉదయం నుంచి శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు బెల్లం, కోడెలు, వెండి, బంగారు కానుకలు సమర్పించి మొక్కుకున్నారు. శోభాయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథన్ని లాగారు. అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గిత్తే వామన్ దంపతులు, ఎంపీ గోడం నగేశ్, తహసీల్దార్ కవితారెడ్డి, పతంగే బ్రహ్మానంద్, ధర్మపాల్ అగర్వాల్, సంజీవ్ ముండే పాల్గొన్నారు. – గుడిహత్నూర్



రథాన్ని లాగుతున్న హనుమాన్ దీక్షాపరులు



నృత్యం చేస్తున్న మహిళలు

రాంజీగోండుకు ఘన నివాళి

బోథ్: మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో, సొనాల మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం రాంజీగోండు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. రాంజీగోండు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బోథ్‌లో మల్లెపూల సుభాష్, ప్రవీణ్, సత్యనారాయణ, భీమ బుచ్చన్న, భీంరావ్, నాగోరావ్, గొడం జ్యోతి, యానప్ప, కేశవ్, సొనాలలో గాజుల పోతన్న, శ్రీధర్, గంగారెడ్డి, పోతన్న, నరేందర్, అమృత్ రావ్ పాటిల్, విద్యాసాగర్ ఉన్నారు.

నార్నూర్: మర్సుకోల రాంజీగోండు అడుగుజాడల్లో నడవాలని తుడుం దెబ్బ జిల్లా పెందూర్ దాదిరావ్, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పెందుర్ సంతోష్ అన్నారు. బుధవారం గాదిగూడ మండలంలోని లోకారి గ్రామంలో మార్సుకోల రాంజీగోండు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక పెద్దలు భగవంతరావు, మాడవి నాగోరావ్ పటేల్, చాహకటి జగన్నాథ్ రావు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని వడగామ్ చౌక్ వద్ద గోండ్‌గూడ ఆదివాసీల ఆధ్వర్యంలో బుధవారం రాంజీగోండు వర్ధంతి నిర్వహించారు. ముందుగా గోండ్‌గూడ నుంచి సంప్రదాయ వాయిద్యాలు వాయిస్తూ.. రాంజీగోండు జెండా వద్దకు చేరుకున్నారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పుర్క బాపురావ్, కోరెంగా సుంకట్‌రావ్, పుర్క చిత్రు, మడావి ఇంద్రు, చహకటి నాగోరావ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



ఇంద్రవెల్లి: పూజలు చేస్తున్న ఆదివాసీలు

ఆదిలాబాద్‌రూరల్: రాంజీగోండు వర్ధంతిని బుధవారం మావల మండలంలోని బట్టిసావర్‌గాం శివారు ప్రాంతంలోని కుమురం భీం గూడలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) రాష్ట్ర కోకన్వీనర్ గోడం గణేష్ మాట్లాడుతూ.. బ్రిటిష్ వారితో పోరాటం చేసిన యోధుడని కొనియాడారు. ఆదివాసీల చరిత్ర ప్రపంచానికి తెలియజేస్తూ ముందు తరానికి అందించే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు వెట్టి మనోజ్, సలాం వరుణ్, గోడం రేణుక, ఉయిక ఇంద్ర, గేడం విష్ణు, అత్రం గణపతి, తొడసం ప్రకాష్ పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌రూరల్: నివాళులర్పిస్తున్న నాయకులు

ఇచ్చోడ: రాంజీగోండు త్యాగాలను స్మరించుకొని, ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆదివాసీ తొమ్మిది తెగల నాయకులు అత్రం మహేందర్, గెడం నాగేందర్‌లు అన్నారు. రాంజీగోండు వర్ధంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని ఆదివాసీ భవన్‌లో ఆయన చిత్రపటానికి నివాళుర్పించారు. బ్రిటిష్‌లకు ఎదురొడ్డి పోరాడిన గొప్ప పోరాట యోధుడు రాంజీగోండు అని కొనియాడారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకుల సిడాం మురళి కృష్ణ, రేణికుంట సురేశ్, పిల్లి నరేశ్, గట్ల సుధాకర్, మల్లేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోండి

నార్నూర్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకంలో దరఖాస్తులు చేసుకొని ఫారాలను ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని ఎంపీడీవో జవహర్‌లాల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడారు. రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇబీసీ, ఈడబ్ల్యూఎస్, ఎమ్‌బీసీ, మైనార్టీల కుటుంబాలకు చెందిన యువతీ, యువకులు స్వయం ఉపాధి, ఆర్థిక, స్వావలంబన, సుస్థిర ఆర్థిక అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అర్హులైన వారు ఈనెల 14లోపు దరఖాస్తు చేసుకొని ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని కోరారు. ఆయన వెంట ఎంపీవో సాయిప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ అర్జున్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో జవహర్‌లాల్

సిలిండర్ ధర తగ్గించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బోథ్: కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను రూ. 50కు పెంచడాన్ని బోథ్ మండల బీఆర్ఎస్ నాయకులు తప్పుబట్టారు. గ్యాస్ సిలిండర్ ధర తగ్గించాలని బుధవారం బోథ్ తహసీల్దార్ సుభాష్ చందర్‌కు వినతిపత్రం అందించారు. పేదల కడుపు కొట్టి, బడా వ్యాపారస్తులకు మేలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. రాయితీ డబ్బులు కూడా జమకావడం లేదని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఆత్మ చైర్మన్ మల్లెపూల సుభాష్, ఎలుక రాజు, సోలంకి సత్యనారాయణ, భీమ బుచ్చన్న, మడావి భీంరావ్, మేడిచెల్మ ప్రవీణ్ కుమార్, వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి నిందితుడి రిమాండ్

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని తాటిగూడకు చెందిన కలీమొద్దీన్ గంజాయి విక్రయిస్తూ గతనెల 23న పరారీ కాగా ఇతర కేసుల్లో వన్‌టౌన్ పోలీసులు ఇటీవల అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం నిందితుడు బయటకు రాగా, ఆయనను మళ్లీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని టూటౌన్ సీఐ కరుణాకర్ రావు తెలిపారు.

సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం

ఇచ్చోడ: మండలంలోని దూబార్‌పేట్‌లో బుధవారం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఉదయం 7 గంటలకు అభిషేకం, హోమం నిర్వహించారు. అనంతరం దూబార్‌పేట్‌లో ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వైష్ణవ సదన్ పీఠాధిపతి నారాయణ్ మహరాజ్ మాట్లాడారు. ప్రతీ గ్రామంలో ప్రతీ రోజ హనుమాన్ చాలీసా పారాయణం గావించాలని కోరారు.

పరామర్శ

తాంసి: భీంపూర్ మండలంలోని కరంజి(టి) గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బక్కి బాపును బుధవారం మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న పరామర్శించారు. గత కొన్ని రోజులుగా బాపు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. మండల అధ్యక్షుడు నాగయ్య, నాయకులు లస్మన్న, నరేందర్ యాదవ్, సతీశ్, కల్చప్ యాదవ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

బోథ్: సొనాల మండలంలోని సాకెర గ్రామానికి చెందిన పాత్రికేయులు రాథోడ్ దేవిదాస్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సొనాల ఎంపీడీవో దుర్గం రాజేశ్వర్ బుధవారం ఆయనను పరామర్శించారు.

సన్మానం

బోథ్: సొనాల మండలం ఏర్పడిన తరువాత మొట్టమొదటి తహసీల్దార్‌గా నియమితులైన మల్లేష్‌ను సొనాల గ్రామానికి చెందిన రైజింగ్‌సన్ యూత్ అధ్యక్షుడు బోరె సాయిప్రసాద్ ఆధ్వర్యంలో యువకులు శాలువాతో బుధవారం సత్కరించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యువకులు విజయ్, శ్రీకాంత్, అరుణ్, బోయన్న పాల్గొన్నారు.

భూగర్భజలాల పెంపుపై దృష్టి సారించాలి

ఇంద్రవెల్లి: భూగర్భజలాల పెంపుపై దృష్టి సారించాలని డీఆర్‌డీఏ అదనపు పీడీ కుటుంబరావ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బందితో సమావేశమయ్యారు. మండలంలో జరుగుతున్న ఉపాధి పనులు, కూలీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పారంపండ్, చెక్‌డ్యాం నిర్మాణ పనులు చేపట్టాలన్నారు,. ఉపాధి పనులపై నిర్లక్ష్యం చేయదన్నారు., కార్యక్రమంలో ఎంపీడీవో జీవన్‌రెడ్డి, ఏపీవో జాదవ్ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

ఏడుగురి అరెస్టు


ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని శాంతినగర్‌లో పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్లు వన్‌టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. బుధవారం పక్కా సమాచారం రావడంతో దాడి చేసినట్లు పేర్కొన్నారు. వీరి నుంచి రూ.2620 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

గంజాయి పట్టివేత

ఉట్నూర్ రూరల్: ఉట్నూర్ మండల పరిధిలో గత నాలుగు రోజులుగా గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులపై పోలీసులు కొరడా ఝళిపిస్తున్నారు. బుధవారం ఉట్నూర్ ఎస్సై మనోహర్ తనిఖీల్లో భాగంగా గంజాయితో బైక్‌పై వెళ్తున్న ముగ్గురిని పట్టుకున్నారు. గంజాయిని ఇచ్చిన అశోద గ్రామానికి చెందిన కొమ్ర రాహుతో పాటు జగిత్యాల జిల్లా రాయికల్ మండలానికి చెందిన మెండె అనిల్, తురగ గౌతంలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అతీఖ్ బేగం అన్నారు. బుధవారం కళాశాలలో యాంటీడ్రగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించడంతో ఆరోగ్యంపై దుష్ప్రభావం పడుతుందన్నారు. చెడు వ్యసనాలకు అలవాటుపడి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. అనంతరం యాంటీ డ్రగ్ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యాంటీడ్రగ్ కోఆర్డినేటర్ కోటయ్య, అనిత, యాఖుబ్ అలీ, రఘు, కానిస్టేబుల్ వంశీ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్, పోలీస్ సిబ్బంది

రాజ్యాంగ పరిరక్షణ కోసమే పాదయాత్ర



పాదయాత్ర చేస్తున్న డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డి



పాదయాత్ర చేస్తున్న నాయకులు

తాంసి: భారత రాజ్యాంగ పరిరక్షణకే గ్రామాల్లో పాదయాత్ర చేపడుతున్నట్లు డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. బుధవారం మండలంలోని వడ్డాడి నుంచి జామిడి వరకు నాయకులతో కలిసి జైబాపు, జై సంవిధాన్, జై భీమ్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర చేపట్టారు. అనంతరం జామిడి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రజల సమస్యలను పరిష్కారించేందుకు కృషి చేస్తూ గ్రామాల్లో అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీలను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. అనంతరం రెడ్డి సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ నారాయణ, సంతోశ్, మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, సుభాష్ రెడ్డి, రామన్న యాదవ్, కేశవ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బద్దం పోతారెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

బోథ్: ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణకే రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేపడుతున్నట్లు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలోని అంబేడ్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ సర్కారు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని ఆరోపించారు. దేశాన్ని కులం, మతం పేరిట విభజించే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోర్ల రాజు యాదవ్, షేక్ నాజర్ అహ్మద్, చట్ల ఉమేష్, షేక్ షాకీర్, సుద్దుల అరుణ్, గూడూరు వంశీరెడ్డి, రవి, పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

గుడిహత్నూర్: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని కాంగ్రెస్ పార్లమెంటరీ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ అన్నారు. బుధవారం మండలంలోని తోషం ఎస్సీ కాలనీలో సన్నబియ్యంతో ఏర్పాటు చేసిన విందులో పాల్గొని ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతీ పేదోడికి న్యాయం జరుగుతుందని పథకాలన్ని నిరంతరంగా కొనసాగుతాయన్నారు. పేదోడికి సైతం నాణ్యమైన సన్నబియ్య భోజనం అందాలని సర్కారు ఉచితంగా అందిస్తోందని తెలిపారు. ఆమె వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నరేశ్‌జాదవ్, మండలాధ్యక్షుడు మల్యాల కరుణాకర్, ఉయిక అనుసూయ, గణేష్ గౌడ్, విష్ణుకాంత్, షకీల్, షాహీద్ పాల్గొన్నారు.



భోజనం చేస్తున్న ఆత్రం సుగుణ

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

ఇచ్చోడ: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. బుధవారం మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన నవేగావ్‌లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. వర్షాకాలం సమీపిస్తున్నందున పంటపొలల్లో పనులు ప్రారంభ దృష్టిలో పెట్టుకొని నిర్మాణాల్లో వేగం పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం గ్రామంలో మంచి నీటి సరఫరాను పరిశీలించారు. మిషన్ భగీరథ నీటి సరఫరా గురించి ఆరా తీశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు ఉన్నారు.



ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో లక్ష్మణ్

పౌష్టికాహారం అందించాలి

నేరడిగొండ: అంగన్‌వాడీ పిల్లలకు పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్తలదేనని పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్ అన్నారు. బుధవారం మండలంలోని బొందిడి గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. అలాగే గ్రామంలో పిల్లలతో పాటు గర్భిణులకు, బాలింతలకు పోషకాహార విషయంపై అవగాహన కల్పించాలన్నారు. హెల్త్ అసిస్టెంట్ జగదీశ్వర్ రెడ్డి, ఏఎన్ఎంలు సంగీత, సౌందర్య, అంగన్‌వాడీ కార్యకర్త జాదవ్ వసంత, ఆశ కార్యకర్త తెల్లబాయి పాల్గొన్నారు.



పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న వైద్య సిబ్బంది

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జీసీడీవో

నేరడిగొండ: వార్షిక పరీక్షలు (ఎస్ఏ-2) తీరును జీసీడీవో మెస్రం ఛాయ పరిశీలించారు. బుధవారం మండలంలోని కుంటాల, లఖంపూర్ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలల్లో జరిగిన పరీక్షలను తనిఖీ చేశారు. మొదటి రోజు నిర్వహించిన తెలుగు పరీక్ష తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. ఆమె వెంట పీజీహెచ్ఎం అంబారావు ఉన్నారు.



పరీక్ష తీరును పరిశీలిస్తున్న జీసీడీవో మెస్రం ఛాయ

టీబీ నిర్మూలనే ధ్యేయం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి సంజీవ్

నార్నూర్: టీబీ నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఝరి పీహెచ్‌సీ వైద్యాధికారి సంజీవ్ అన్నారు. బుధవారం గాదిగూడ మండలంలోని ఝరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ నివారణ కోసం వైద్య ఆరోగ్య శాఖ అన్నిరకాల చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించే ఉచిత మందులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట హెల్త్ సూపర్‌వైజర్ సంజయ్ అడే, టీబీ ఏసీఎఫ్ కోఆర్డినేటర్ తిరుపతి, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

వాహనాలకు నంబర్ ప్లేట్‌లు లేకపోతే సీజ్ చేస్తాం

బేల: వాహనాలకు నంబర్ ప్లేట్‌లు లేకపోతే సీజ్ చేస్తామని ఎస్సై దివ్యభారతి హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు. పట్టుబడిన వాహనాల్లో ఎనిమిది వాహనాలకు నంబర్ ప్లేట్లు లేవన్నారు. ప్రతిఒక్కరూ ప్రయాణ సమయంలో వాహన పత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు. ఆమె వెంట ఏఎస్సై కనక జీవన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.